


సాయంత్రం ఐదు దాటుతోంది.

ఆఫీసులు ఒదిలే టైము. రోడ్లన్నీ రద్దీగా ఉన్నాయి. ఈ సెవెన్ సీటర్ డ్రైవింగ్ ఆటోలు వచ్చాక రోడ్డు మీద చాలా సమస్యలు ఎదురవుతున్నాయి. ఎక్కడ పడితే అక్కడ ఆపుతారు. తిన్నగా పోతాడో తెలియదు సైడ్‌కి తీసుకుంటాడో తెలియదు. సైడ్‌కి తీసుకుంటూనే మళ్ళీ బండిని తిన్నగా తీస్తాడు.

విసుక్కుంటూ స్కూటర్ని పక్కకి తీసుకోబోయిన రవిచంద్ర వెర్రికేక పెడుతూ ఫుట్‌పాత్ మీదకి స్కూటర్‌తో సహా పడ్డాడు. ముందు ఆటోవాడు సడన్ బ్రేక్ వెయ్యటం, పక్కనుంచి పన్నెండేళ్ళ కుర్రాడు చిన్న సైకిల్ మీద అడ్డంగా రోడ్డు దాటబోవటంతో రవిచంద్ర స్కూటర్ ధబ్బున పక్కకి పడిపోయింది.

కీచ్ కీచ్.... ధబ్ ధబ్..... అమ్మో.....

క్షణంలో గందర గోళం.

స్కూటర్‌తో సహా ఫుట్‌పాత్ మీదకి పడ్డ రవిచంద్రతో పాటు ఆ సైకిల్ మీద వున్న కుర్రాడు పడిపోయాడు.

గబగబా నల్గురూ కూడి ముందు ఆ కుర్రాడ్ని, వాడి మీద పడ్డ చిన్న సైకిల్‌ని తీసి రోడ్డు పక్కకి తీసుకెళ్ళారు. ఆ కుర్రాడికి దెబ్బలు తగల్లేదు. కాని నల్గురూ చుట్టూ మూగి మందలిస్తున్నారు రోడ్డుకి అలా అడ్డంగా పోకూడదని, ఏదన్నా గ్రౌండులోకి వెళ్ళి సైకిల్ నేర్చుకోవాలని.

కిందపడ్డ రవిచంద్ర కూడా లేవబోతుంటే సుతారంగా ఒక గాజుల చెయ్యి ఆసరా అందించింది.

ఆ స్పర్శకి చివ్వున తల ఎత్తి చూశాడు నలభై ఏళ్ళ బ్రహ్మచారి రవిచంద్ర.

ఒక్కసారి గప్పున జ్వలించిన జ్యోతుల్లా రవిచంద్ర కళ్ళు అట్టే నిలిచి పోయాయి. పాదరసం అటు ఇటు తోణికినట్లు అతనికళ్ళు నిండా సంభ్రమం ఒక్కసారి వేగంగా కదిలింది. ఆ స్త్రీకేసి చూస్తూనే మెరుపు కొట్టినట్లు అయ్యింది. తెప్పరిల్లి ఉక్కిరి బిక్కిరిగా నోరు తెరిచి అట్టే వుండిపోయాడు. దాదాపు ఆ స్త్రీ కూడా అటువంటి చిత్రమైన పరిస్థితికి లోనయి బొమ్మలా అలాగే వుండి పోయింది.

కొద్ది క్షణాలు ఇద్దరూ విచిత్ర అనుభూతికి



## కొత్త ఫ్లాట్

ఫ్లాప్ హీరోయిన్, మిస్ ఏషియా పసిఫిక్ దియా మిర్జా ముంబయిలోని బాంద్రాలో సొంత ఫ్లాట్ కొనుక్కుంది. ఈ రోజుకోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న దియా తన కోరిక నెర వేరినందుకు పరమానందపడిపోతోంది. హీరోయిన్లకు సొంత ఫ్లాట్స్ కొనుక్కోవడం కొత్త విషయం కాకపోయినా మహాఫ్లాప్ హీరోయిన్ దియామిర్జా కూడా ఫ్లాట్ కొనుక్కునే స్థాయికి ఎదిగడం ఆశ్చర్యమే మరి!

లోనయ్యారు.

ఇద్దరి చూపులూ చిక్కుకున్నాయి. ఇద్దరి మతులు గతి తప్పాయి.

ముందుగా రవిచంద్ర తేరుకున్నాడు. స్కూటర్ని పక్కకి తీస్తూ "ర.... రమ్యా?" అన్నాడు.

'ర... రవీ. నువ్వా?' అంది ఆమె తత్తర పాటుగా 'దెబ్బ తగిలిందా?' అంది మట్టి అంటి గీరుకుని పోయిన అతని చేతులకేసి చూస్తు.

నిజానికి కాస్త దెబ్బ తగిలింది. మోచేతులు చురచుర మండుతున్నాయి. కాని అతని మనసంతా ఆహ్లాదంగా అయిపోయింది. "చిన్న దెబ్బ తగిలితే తగిలింది. కిందపడితే పడ్డాను. కాని నాకు బంగారం దొరికింది" అనుకున్నాడు మనసులో.

'నిన్నే రవి. దెబ్బ తగిలిందా?' అంది అతని చేతి దగ్గర రాస్తూ.

'లేదు.' అంటూ ఆపేక్షగా ఆమె చేతిని పట్టుకున్నాడు. పోయిన నిధిని దొరికించుకున్నట్లు అపురూపంగా ఆమెని చూస్తు 'రమ్యా ఎలాగున్నావ్. బాగున్నావా?' అన్నాడు ఉద్విగ్నంగా. అతని గొంతు నిండా ఆనందం చిందులు తొక్కుతోంది.

ఆ ఆత్మీయతకి పులకరిస్తున్నట్లు ఆమె మధురంగా నవ్వింది. ముత్యాలు రాల లేదు గాని అంతటి రసవాహిని పొంగి పొర్లింది. ఇహ లోకం మరిచినట్లు ఇద్దరూ ఒకర్ని ఒకరు తమకంగా అలా చూపులలోనే కౌగలించుకుంటూ ఉండి పోయారు. రవికి అప్పుడే ట్రాఫ్ పలుచబడింది. కొద్దిగా బాల్డ్ హెడ్ వస్తోంది.

రమ్యకి చెంపల దగ్గర కొద్దిగా జుట్టు తెల్లబడి కళ్ళ కింద కనీ కనిపించని నల్లని వలయాలు ఏర్పడుతున్నాయి. గుంపుని చెదర కొడుతూ ట్రాఫిక్ పోలీసులు విజిల్సు వేస్తుంటే ఇద్దరూ పక్కకి తప్పుకున్నారు.

రవి రమ్య దగ్గర్లో వున్న చెమన్‌లోకి వెళ్ళి కూర్చున్నారు. చీకట్లు ముసురుతూ వుండటంతో వీధి దీపాలు వెలిగాయి.

'చెప్పు. ఎలాగున్నావ్ రమ్యా?'

'నాకేం బాగానే ఉన్నాను?'

నేనింకా నీకు జ్ఞాపకం ఉన్నానా

రమ్య రమ్యంగా నవ్వింది.

'ఆ మాట నేను అడిగితే బాగుంటుంది.' అంది

'తిన్నగా నా ముఖంలోకి.... కాదు.... నా మనసులోకి చూడగలిగితే చూసి అడుగు." అన్నాడు దూకుడుగా. ఆ అనటంలో ఎంతో అక్కసు కసి ఎవరి మీదో తెలియని కోపం.

రమ్య తలదించుకుంది.

ఆమె కళ్ళ నిండా నీళ్ళూరాయి.

రవి సర్దుకుంటున్నట్లు అన్నాడు. 'రమ్యా. నిన్ను బాధ పెట్టటం నాకు నచ్చదు. మనిద్దరం చాలా రోజులకి..... కాదు చాలా సంవత్సరాలకి కలుసుకున్నాం. చెప్పు ఎలా ఉన్నావ్. ఈ ఊళ్ళో ఎందుకుంటున్నావ్? మీ వారికి ఇక్కడ ఉద్యోగమా?'

ముత్యాలు ఒలకపోస్తూ రమ్య రమ్యంగా నవ్వింది "నేను ఇక్కడ గవర్నమెంటు డిగ్రీ కాలేజీలో లెక్చరర్‌గా చేస్తున్నాను. వర్కింగ్ ఉమెన్

**(18వ పేజీ చూడండి)**




**ఆటవిడుపు**

**పిల్లల సచిత్ర మాస పత్రిక**

**నవంబర్**

**2002 సంచిక**

**విడుదలయింది**

**చదవండి! చదివించండి!!**

## పైవాడి దయ
(5వ పేజీ తరువాయి)

హాస్టల్‌లో ఉంటున్నాను. నేను పెళ్ళి చేసుకోలేదు రవి."

'ని.... నిజమా? రవి సంభ్రమంగా చూశాడు. అతని కళ్ళ నిండా కోటి కాంతుల ఆనందం.'

'నిజమా రమ్యా?' వింతగా అడిగాడు.

'నిజమే. మరి నీ సంగతి చెప్పు. మీ ఆవిడ పిల్లలూ....'

'.....చెప్పనా?'

రవి ఆమె మృదువైన చేతిని పట్టుకుని తన చెక్కిలికి ఆన్చుకున్నాడు. ఆ చేతిని విడిపించుకోబోయింది. కాని మరింత పట్టు బిగించాడు.

ఇద్దరి మనసులు ఇరవై రెండు సంవత్సరాలు వెనక్కి వెళ్ళాయి.

❋ ❋ ❋

ఆ రోజుల్లో ఇద్దరూ కాలేజిమేట్స్. రవి - రమ్య ఇద్దరూ పీకల దాకా ప్రేమలో మునిగి పోయారు. రమ్య ఐదుగురు అక్క చెల్లెళ్ళలో పెద్దది. అన్నదమ్ములు లేరు. వేరే కులం వాడైన రవిచంద్రని ప్రేమించిందని తెలిసి తండ్రి తీవ్రంగా మందలించి కట్టడి చేశాడు. అగ్నిహోత్రులు ఇంట పుట్టి కులాన్ని సంకరం చేస్తావా అంటూ సింహంలా గర్జించాడు. నువ్వు ఇలాంటి పని చేస్తే నీ చెల్లెళ్లని ఎవరన్నా చేసుకుంటారుటే మేం అందరం కట్ట కట్టుకుని చావాలా?" అంది తల్లి. అంతే కాదు ఆవిడ ఒక రోజు ఎలకల మందు తింది కూడా. ఎలాగో బ్రతికించారు. ఈ కాల సంకరం, పది మందిలో తలవంపులు కంటే నేను చావటమే నయం అంది ఆవిడ ఏడుస్తూ.

తను రవిని చేసుకుంటే సుఖంగానే వుంటుంది. కాని ఎన్నో సాంఘిక సమస్యలు భయపెట్టాయి. తల్లి చెల్లెళ్ల జీవితాలు తల్లక్రిందులు అవుతాయనిపించింది. తండ్రి ఛండశాసనుడు. అందుకే రవికి దూరంగా వెళ్ళిపోయింది.

ఎవరు ఎక్కడో తెలియనంత అగాధాలు ఏర్పడ్డాయి. ఇద్దరి దారులు వేరయ్యాయి.

అపరిచితుల్లాగ మిగిలిపోయారు. పక్షుల్లా ఎవరి బ్రతుకులు వాళ్ళవి అయ్యాయి.

కాని తిరిగి మళ్ళీ ఇన్నేళ్ళకి.... ఇన్నాళ్ళకి?

యాధృచ్ఛికంగా నడి రోడ్డు ప్రక్కన తారస పడ్డారు. రవి ముఖంలోకి అలాగే చూస్తూ వుండిపోయింది రమ్య. ఇద్దరి మనసులు చల్లగా అయ్యాయి.

'ఊం. అయితే రమ్యా. నువ్వు పెళ్ళి చేసుకోలేదన్నమాట.'

'లేదు' అన్నట్లు తల అడ్డంగా ఊపింది.

'మరి మీ వాళ్ళు ఊరుకున్నారా?'


'లేదు చాలా సంబంధాలు తెచ్చారు. బలవంతాన ముడి పెట్టాలని చూశారు. నేను ఒక్కటే చెప్పాను. 'మీ పరువు ప్రతిష్ఠల కోసం నా ప్రేమని త్యాగం చేశాను. అంత మాత్రాన మీరు తెచ్చిన వాడ్ని చేసుకోవటానికి నేను మరబొమ్మని కాను. ఇంకోసారి నా పెళ్ళి గొడవ ఎత్తితే నా శవాన్నే చూస్తారు." అని శాసించాను. ఒకసారి గొడవైంది నిద్రమాత్రలు తిన్నాను. ఆ తరువాత మా వాళ్ళు నా పెళ్ళి ప్రస్తావన చెయ్యలేదు.

'అలాగా?' విస్తు పోయాడు రవి.

'అవును రవి. ప్రేమ ఒకరితో పెళ్ళి ఒకరితో నాకు నచ్చదు. పరిస్థితుల ప్రాబల్యానికి నీకు దూరం అయ్యాను. కాని నా మనసుని ఎలా దూరం చేసుకోను? మా చెల్లెళ్ళందరి పెళ్ళిళ్ళు అయ్యాయి. నాన్న పోయి రెండేళ్ళు అయ్యింది. మా అమ్మ మా మేనమామ దగ్గర ఉంటోంది. నేను సర్వీస్ కమీషన్ రాశాను. డిగ్రీ కాలేజిలో లెక్చరర్‌గా స్థిరపడ్డాను. నా బ్రతుకు నేను బ్రతుకుతున్నాను. అందరి దృష్టిలో నేను ఒంటరి దాన్ని. వృద్ధ కన్యని. కాని నాకా ఆలోచన ఎన్నడూ రాలేదు. నా మనస్సునిండా నా ఆలోచన్ల నిండా నువ్వే ఉన్నావు. ఆనాటి మన పరిచయం, జ్ఞాపకాలు, మన ప్రేమ అన్ని నా వెంటనే ఉన్నాయి. ఆ జ్ఞాపకాలే నాకు తోడు నీడ. లోకానికి నేను ఒంటరి దాన్ని కాని నేను జంటగా బ్రతుకుతున్నాను. నా మనసే నాకు తోడు." రమ్య చెప్పటం ఆపి రవికేసి చూసింది.

రవి చొరవగా ఆమె రెండు చేతుల్ని తన చేతుల మధ్య బంధించాడు.

"రమ్యా కాస్త అటు ఇటుగా నువ్వు ఆలోచించి నట్టే నేను ఆలోచించాను. మీ నాన్నగారు, మీ బాబయ్యలు కర్రలు తీసుకుని ఒక రోజు నా గదికి వచ్చి నన్ను చంపినంత పని చేశారు. "నా కూతురు నిన్ను గనక చేసుకుంటే నీకంటే ముందు దాన్ని చంపి ఆ తరువాత నీ దగ్గరకి వస్తాను" అన్నాడు మీ నాన్న. పోలీసు ఆఫీసరు చేత వార్నింగ్ ఇప్పించాడు. తప్పనిసరిగా నీకు దూరంగా వెళ్ళి పొయ్యాను. నేను మొండిగా ప్రవర్తిస్తే నీ చావు చూడవలసి వస్తుందేమో అనిపించింది. నా మనసు పెళ్ళి మీదికి పోలేదు. నీ ఆలోచనలు నీ ఉత్తరాలు అన్ని నా దగ్గర భద్రంగా ఉన్నాయి. పెళ్ళి లేకపోతే బ్రతకలేమా అనిపించింది. ఒంటరితనం వేధించినప్పుడల్లా నీ ఫొటో చూస్తూ నీ ఉత్తరాలు మళ్ళీ మళ్ళీ చదువుతూ వుండిపోతాను. నా మాట మీద నమ్మకం లేకపోతే నా క్వార్టర్సుకి రా... నా అల్మారాలో భద్రంగా వున్న నీ ఫొటో ఉత్తరాలు



### రహస్య వివాహం

సొట్టబుగ్గల సుందరి ప్రీతీజింతా, అమీర్ ఖాన్‌ల మధ్య జరుగుతున్న రొమేన్స్ భాగోతం గురించి బాలీవుడ్‌లో రూమర్స్ జోరుగా వినిపిస్తున్నాయి. ప్రీతీజింతా, అమీర్‌ఖాన్‌ల పెళ్ళి రహస్యంగా జరిగిపోయిందని కొందరు అంటున్నారు. ఇదే విషయాన్ని ప్రీతీని అడిగితే 'అమీర్‌తో నా పెళ్ళి జరిగిపోయిందని అందరూ నాకు శుభాకాంక్షలు చెబుతున్నారు, కొందరైతే పెళ్ళికి పిలవలేదని కోపంతో ఫోన్‌లోనే అడుగుతున్నారు. నా జీవితంలో ఒక వ్యక్తి ఉన్న విషయం నిజమే. నేను అతన్ని ప్రాణం కంటే మిన్నగా ప్రేమిస్తున్నాను. కానీ ఆ వ్యక్తి గురించి ఇప్పుడే బయటపెట్టను' అని అంటోంది. చివరికి ఇది కేవలం పుకారు మాత్రమేనని కొట్టిపారేసింది.



## అలాంటి ఉద్దేశ్యం లేదు

కావేరీ జలాల విషయంలో తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల మధ్య జరిగిన వివాదంలో సినీప్రముఖులు పాల్గొని ర్యాలీని నిర్వహించి, తమిళనాడుకు తమ వంతు ప్రోత్సాహాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రముఖ నటుడు కమలహాసన్, రజనీకాంత్‌లు రాజకీయాల్లో ప్రవేశించనున్నారనే వార్త బలంగా వినిపించింది. కానీ కమల్ మాత్రం తనకు రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేదంటున్నాడు. రాజకీయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకోవడానికి కనీసం ఇరవై ఐదేళ్ళు పడుతుందని, ఈ వయస్సులో అది జరిగేపని కాదని అంటున్నాడు. సో! ఇక రజనీకాంత్‌కు లైన్ క్లియర్ అయినట్లే.

చూపిస్తాను." అన్నాడు ఆవేశంగా.

రమ్య నవ్వింది 'నిజంగానే అప్పుడు రాసిన ఉత్తరాలు, నా ఫొటో నీ బీరువాలో ఉన్నాయా రవి?'

'నిజం రమ్యా, నా వెంటరా చూపిస్తా.' ఆవేశంగా చేతిని గుండె మీదికి పెట్టుకున్నాడు.

రమ్య మళ్ళీ అందంగా నవ్వింది. తన హ్యాండ్ బ్యాగ్ తీసి అడుగున వున్న సీక్రెట్ కంపార్టు మెంటు అరజిప్ లాగి రెండు పాత నలిగిన ఉత్తరాలు, ఒక ఫొటో తీసి అతనికి అందించింది.

రవి నివ్వెరపోయ్యాడు.

ఆ ఫొటో రవిది. ఆ ఉత్తరాలు రెండే. ఒకటి అతడు రాసిన మొదటి ప్రేమ లేఖ. రెండోది ఆఖరిగా రాసిన ఉత్తరం. నిన్ను నేను మర్చిపోలేను. విధి మనల్ని విడదీస్తుంది బాహ్యంగా నీకు దూరం అయినా నీ తలపులే తోడుగా జీవిస్తాను అంటూ రవి రాసిన ఆఖరి ఉత్తరం.

తను ఎక్కడో బీరువాలో దాచుకున్నాడు. కాని రమ్య తన హ్యాండ్ బ్యాగ్‌లో అనుక్షణం వెంట పెట్టుకుంది.

రవి కళ్ళనిండా నీళ్ళు చిమ్మాయి. మాటలు మర్చిపోయిన వాడిలా ఆమె కేసి అలా చూస్తూ ఉండిపోయాడు. ఘోర తపస్సు తరువాత ప్రత్యక్షం అయిన దేవత ఎక్కడ మాయం అయిపోతుందో అన్నట్లు మరింత గట్టిగా ఆమె చేతిని పట్టుకున్నాడు.

'మనిద్దరం విడిపోయి ఇరవై ఏళ్ళు దాటింది కదూ? మళ్ళీ ఇలా కలుస్తాం అనుకోలేదు. అయితే నువ్వు ఒంటరిదానివన్న మాట.'

'ఏం ఇంకా సందేహమా?'

'లేదు రమ్యా. భగవంతుడు మన ప్రేమని దీవించాడు. లేకపోతే ఒకరికోసం ఇంకొకరం అన్వేషిస్తూ ఈ జీవన సంధ్యలో మనిద్దరం ఇలా కల్సుకోవటం ఏమిటి? ఎవరికి వారు ఒంటరిగా మిగిలిపోవటం ఏమిటి? ప్రేమంటే ఇదేనేమో.'

"కావచ్చు."

'రమ్యా, మనిద్దరం పెళ్ళి చేసుకుందాం. హాస్టల్ వద్దు - నా ఇంటికి వచ్చెయ్యి.'

రమ్య నవ్వింది.

'ఇప్పుడు నా వయసు ఎంతో తెలుసా? ముప్పయి ఎనిమిది."

"నా వయసు నలభై'

'ఇద్దరు ముసలాళ్లకి పెళ్ళా?'

'కాదు. మనిద్దరికి మానసికంగా ఇరవై ఏళ్ళ క్రితమే పెళ్ళి అయింది. అప్పుడు నా వయసు ఇరవై ఒకటి, నీ వయసు పద్దెనిమిది. అప్పుడు పరిస్థితులు కలిసి రాలేదు. అందుకని ఇప్పుడు మన మ్యారేజి 'డే' ఘనంగా జరుపుకుంటున్నాం అంతే.'

వేయి వసంతాలు ఒక్కసారికి తొంగి చూసినట్లు రమ్య ముఖం ప్రఫుల్లం అయ్యింది.

రవి తమకంగా రమ్య ముఖాన్ని తన రెండు చేతుల మధ్య బంధించి ఆమె కళ్ళల్లోకి సూటిగా చూశాడు. రవి చంద్ర ఒకటైన క్రాపు పలుచబడింది. కళ్ళకి జోడు వచ్చింది. బలంగా వుండే అతని చెక్కిళ్ళు పల్చబడ్డాయి.

అయినా రమ్య కళ్ళకి అలనాటి రవిచంద్ర అందమైన ముఖమే కనిపిస్తోంది.

సంజె వెలుగు పూర్తిగా అంతరించింది. మసక చీకట్లు క్రమంగా దట్టం అవుతున్నాయి. చెట్ల నీడన ఆ చీకటి మరింత దట్టంగా ఉంది. బయట రోడ్ల మీద దీపాలు వెలుగుతున్నాయి. కాని ఆ చిన్న చెమన్‌లో దీపాలు లేక పోవటంతో ఆ చీకటి మరింత దట్టంగా ఉంది.

కాని ఆ ఇద్దరి హృదయాల్లో ప్రేమ దీపాలు వెలుగుతున్నాయి. పెళ్ళి మంత్రాలు మ్రోగుతున్నాయి. అంతా పైవాడి దయ!

❋

